## 367వ అధ్యాయం

# ٣٦٧ - بَابُ تَحْرِيمِ انْتِسَابِ الإِنْسَانِ إِلَى غَيْرِ أَبِيهِ وَتَوَلِّيهِ غَيْرَ مَوَالِيهِ

# తన రక్త సంబంధాన్ని, తన బానిసత్వ సంబంధాన్ని వక్రీకరించుకోవటం నిషిద్ధం

١٨٠٤ - عَنْ سَعْدِ بنِ أَبي وَقَّاصٍ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ النَّبِيَّ ﷺ قَالَ: «مَنِ ادَّعَى إِلَى غَيْرِ أَبِيهِ وَهُوَ يَعْلَمُ أَنَّهُ غَيْرُ أَبِيهِ، فَالجَنَّةُ عَلَيْهِ حَرَامٌ» متفقٌ عَلَيْهِ.

1804. హజ్రత్ సాద్ బిన్ అబూ వఖ్ఖాస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఒక వ్యక్తి తన తండ్రి కాని వాణ్ణి - అతను తన తండ్రి కాడని తెలిసి ఉన్నప్పటికీ- తన కన్నతండ్రిగా సూచించుకుంటే అతనికి స్వర్గం నిషిద్ధం అవుతుంది.

(బుఖారీ-ముస్లిం)

*(సహీహ్ బుఖారీలోని ఫరాయెజ్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని ఈమాన్ ప్రకరణం)*

١٨٠٥ - وعن أَبي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ عَنِ النَّبِيِّ ﷺ قَالَ: «لا تَرْغَبُوا عَنْ آبائِكُمْ، فَمَنْ رَغِبَ عَنْ أَبِيهِ، فَهُوَ كُفْرٌ» متفقٌ عليه.

1805. హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: కన్న తండ్రిని తండ్రిగా అంగీకరించకపోవటం కుఫ్ర్ (సత్యతిరస్కారం) అవుతుంది. కనుక మీరు మీ తాతముత్తాతలకు విముఖులయిపోకండి.

(బుఖారీ-ముస్లిం)

*(సహీహ్ బుఖారీలోని ఫరాయెజ్ ప్రకరణం -సహీహ్ ముస్లింలోని ఈమాన్ ప్రకరణం)*

## ముఖ్యాంశాలు

పై రెండు హదీసుల భావం ఒక్కటే. ఉద్దేశ్యపూర్వకంగా తన తండ్రి గురించి చెప్పకుండా వేరొకర్ని తన కన్నవారుగా చెప్పుకోవటం. ఇలా చేయటం అక్రమం అని తెలిసి కూడా ఎవడైనా ఈ దైవాజ్ఞను అబద్ధంగా కొట్టిపారేస్తే అతను కాఫిర్ (దైవతిరస్కారి) అవుతాడు. మరెవడైనా అలా చేయటం హరామ్ అని భావిస్తూనే ప్రాపంచికపరమైన లాభాల కోసమో, ఇతరుల సిరిసంపదల మీద ఆశతోనో అలా చెబుతున్నట్లయితే అప్పుడు కూడా అది ఘోరపాపం (గునాహె కబీరా) గానే భావించబడుతుంది. దీనికి ఒడిగట్టినవాడు తన పాపానికి నరకంలో శిక్ష అనుభవించిన తర్వాతగాని స్వర్గభాగ్యాలకు నోచుకోడు. రక్తసంబంధాల పరిరక్షణ నిమిత్తం ఇటువంటి అక్రమ పద్ధతులను ఘోరమైన పాపాలుగా పేర్కొనటం జరిగింది. రక్త సంబంధ హక్కులకు ఇస్లాంలో ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఆ సంబంధాలను గనక పరిరక్షించకపోతే హక్కుల అపహరణ మొదలవుతుంది.

١٨٠٦ ـ وَعَنْ يزيدَ بنِ شريكِ بنِ طارقٍ قالَ: رَأَيْتُ عَلِيّاً رَضِيَ اللهُ عَنْهُ عَلى المِنْبَرِ يَخْطُبُ، فَسَمِعْتُهُ يَقُولُ: لا وَاللهِ! مَا عِنْدَنَا مِنْ كِتَابٍ نَقْرَؤُهُ إِلَّا كِتَابَ اللهِ، وَمَا في هذهِ الصَّحِيفَةِ، فَنَشَرَهَا فَإِذا فِيهَا أَسْنَانُ الإِبِلِ، وَأَشْيَاءُ مِنَ الجِرَاحَاتِ، وَفِيهَا: قالَ رَسولُ اللهِ ﷺ: «المَدِينَةُ حَرَمٌ مَا بَيْنَ عَيْرٍ إِلَى ثَوْرٍ، فَمَنْ أَحْدَثَ فِيهَا حَدَثاً، أَوْ آوَى مُحْدِثاً، فَعَلَيْهِ لَعْنَةُ اللهِ وَالمَلائِكَةِ وَالنَّاسِ أَجْمَعِينَ، لا يَقْبَلُ اللهُ مِنْهُ يَوْمَ القِيَامَةِ صَرْفاً وَلا عَدْلاً، ذِمَّةُ المُسْلِمِينَ وَاحِدَةٌ، يَسْعَى بِهَا أَدْنَاهُمْ، فَمَنْ أَخْفَرَ مُسْلِماً، فَعَلَيْهِ لَعْنَةُ اللهِ

1806. హజ్రత్ యజీద్ బిన్ షరీక్ బిన్ తారిఖ్ (రజి) కథనం: హజ్రత్ అలీ (రజి) వేదికమీద నించొని ఉపన్యాసం ఇస్తూ ఇలా అంటుండగా నేను చూశాను: దైవం సాక్షి! ఈ గ్రంథం మరియు ఈ ప్రతిలో ఉన్న ఆదేశాలు తప్ప మా దగ్గర మరే పఠన గ్రంథమూ లేదు. ఆ మాట చెప్పి ఆయన ఆ ప్రతిని తెరిచి చూపించారు. అందులో (రక్తపరిహారానికి చెల్లించవలసిన) ఒంటెల వయస్సులు, గాయాలకు (చెల్లించవలసిన నష్టపరిహార) ఆదేశాలు కొన్ని రాయబడి ఉన్నాయి. అందులోనే దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారని ఉంది: మదీనా నగరం ఐర్ నుంచి సౌర్ వరకు పవిత్ర (నిషిద్ధ) ప్రాంతం. ఇక్కడ ఎవరైనా బిద్అత్‌లు సృష్టిస్తే లేక బిద్అత్‌లు

وَالمَلائِكَةِ وَالنَّاسِ أَجْمَعِينَ لَا يَقْبَلُ اللهُ مِنْهُ يَوْمَ الْقِيَامَةِ صَرْفاً وَلا عَدْلًا، وَمَنِ ادَّعَى إِلَى غَيْرِ أَبِيهِ، أَوِ انْتَمَى إِلى غَيْرِ مَوَالِيهِ، فَعَلَيْهِ لَعْنَةُ اللهِ وَالمَلائِكَةِ وَالنَّاسِ أَجْمَعِينَ، لا يَقْبَلُ اللهُ مِنْهُ يَوْمَ الْقِيَامَةِ صَرْفاً وَلا عَدْلًا». متفقٌ عليه. «ذِمَّةُ المُسْلِمِينَ» أَيْ: عَهْدُهُمْ وَأَمَانَتُهُمْ. وَ«أَخْفَرَهُ»: نَقَضَ عَهْدَهُ. وَ«الصَّرْفُ»: التَّوْبَةُ، وَقِيلَ الحِيلَةُ. وَ«العَدْلُ»: الفِدَاءُ.

సృష్టించేవాడికి ఆశ్రయం కల్పిస్తే అతనిమీద దేవుని శాపం, దైవదూతల మరియు ప్రజలందరి శాపం పడుతుంది. ప్రళయదినాన దేవుడు అతని ఏ ఫర్జ్ ఆరాధననూ, మరే నఫిల్ ఆరాధననూ అంగీకరించడు. ముస్లిం లందరి ప్రమాణం ఒక్కటే. వారిలోని అత్యంత అల్పుడు సైతం దానికోసం కృషిచేయగలడు. ఎవరైనా ఒక ముస్లిం ప్రమాణాన్ని భగ్నం చేస్తే అతని మీద దేవుని, దైవదూతల మరియు ప్రజలందరి శాపం పడుతుంది. ప్రళయ దినాన దేవుడు ఏ ఫర్జ్ ఆరాధననూ, మరే నఫిల్ ఆరాధననూ అంగీకరించడు. ఎవరైనా తన కన్న తండ్రిని కాదని వేరొకణ్ణి తన తండ్రిగా తలచుకుంటే లేక తన యజమానిని కాదని వేరొకర్ని తన యజమానిగా సూచించుకుంటే అతని మీద దేవుని, దైవదూతల మరియు ప్రజలందరి శాపం పడుతుంది. ప్రళయదినాన దేవుడు అతని ఏ ఫర్జ్ ఆరాధననూ, మరే నఫిల్ ఆరాధననూ ఆమోదించడు.

(బుఖారీ-ముస్లిం)

“జిమ్మతుల్ ముస్లిమీన్” అంటే ముస్లింల ప్రమాణం, ముస్లింలు ఎవరికైనా రక్షణ కల్పించటం అని అర్థం. అఖ్ ఫరహూ అంటే, “అతను

ఆ ప్రమాణాన్ని భగ్నం చేస్తే" అని అర్థం. 'సర్‌ఫున్' అంటే పశ్చాత్తాపం, 'అద్‌లున్' అంటే పరిహారం అని భావం.

(సహీహ్ బుఖారీలోని ఫరాయెజ్ ప్రకరణం -సహీహ్ ముస్లింలోని ఇత్‌ఖ్ ప్రకరణం)

## ముఖ్యాంశాలు

పై హదీసు మూలంలో 'ఐర్' మరియు 'సౌర్' అనే రెండు పదాలు ఉపయోగించబడ్డాయి. ఇవి మదీనా నగరంలోని రెండు కొండల పేర్లు. ఈ రెండు కొండల మధ్యగల ప్రాంతం 'హరమ్' (నిషిద్ధ) ప్రాంతంగా ఖరారు చేయబడింది. కనుక మక్కా హరమ్ ప్రాంతంలో మాదిరిగానే ఇక్కడ కూడా జంతువులను వేటాడటం, చెట్లు నరకటం ధర్మసమ్మతం కాదు. అలాగే అవిశ్వాసులు, ముష్రిక్కులు ఈ ప్రాంతంలో అడుగుపెట్టటానికి కూడా అనుమతి ఉండదు.

హదీసు మూలంలో 'సర్‌ఫున్', 'అద్‌లున్' అనే మరో రెండు పదాలు వాడబడ్డాయి. పండితులు ఈ పదాలకు ఎన్నో అర్థాలు చెప్పారు. వాటిలో అన్నిటికంటే బాగా ప్రచారం పొందిన అర్థాలనే మేము తర్జుమాలో తీసుకున్నాం. అవి: సర్‌ఫున్, అంటే విధిగా నిర్ణయించబడిన ఆరాధనలు. అద్‌లున్ అంటే నఫిల్ ఆరాధనలు. ఆ తర్వాత బాగా ప్రచారంలో ఉన్న అర్థాలు గ్రంథకర్త ఇమామ్ నవవీ (రహ్మలై) హదీసు చివర్లో పేర్కొన్నవి. 'సర్‌ఫున్' అంటే పశ్చాత్తాపం, 'అద్‌లున్' అంటే పరిహారం. ప్రళయదినాన అలాంటి పాపాత్ముల పశ్చాత్తాపమూ ఆమోదించబడదు. వారి నుండి ఎలాంటి పరిహారమూ స్వీకరించబడదన్న మాట!

దీని ద్వారా పై హదీసులో పేర్కొనబడిన మూడు కార్యాలూ ఎంతటి ఘోరమైన పాపాలో బోధపడుతోంది. దైవప్రవక్త (స) హజ్రత్ అలీగారికి ఏవో కొన్ని ప్రత్యేక ఆదేశాలిచ్చారనీ, ఆ ఆదేశాలు ఆయనకు తప్ప మరెవ్వరికీ ఇవ్వలేదని నేడు కొంతమంది చేస్తున్న ప్రచారంలో ఏమాత్రం సత్యం లేదన్న విషయం కూడా ఈ హదీసు ద్వారా మనకు బోధపడుతోంది. సూఫీ, షియా వర్గాల్లో మనకు ఇటువంటి వాదనలు వినపడ్తుంటాయి. ఇవన్నీ ప్రజలు కల్పించుకున్న మాటలే గాని వీటిలో రవ్వంత కూడా సత్యం లేదు. దైవప్రవక్త బోధనలు సార్వజనీనమై ఉంటాయి. తన ఆదేశాలను, బోధనలను కొందరికి మాత్రమే పరిమితం చేయటం దైవప్రవక్త ఔన్నత్యానికే విరుద్ధం.

1807. దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచిస్తుండగా తాను విన్నట్లు హజ్రత్ అబూ జర్ర్ (రజి) వివరించారు: ఉద్దేశ్యపూర్వకంగా తన తండ్రిని కాదని

١٨٠٧ - وَعَنْ أَبِي ذَرٍّ رَضِيَ اللهُ عَنْهُ أَنَّهُ سَمِعَ رسولَ اللهِ ﷺ يقُولُ: «لَيْسَ مِنْ

رَجُلٍ ادَّعَى لِغَيْرِ أَبِيهِ وَهُوَ يَعْلَمُهُ إِلَّا كَفَرَ، وَمَنِ ادَّعَى مَا لَيْسَ لَهُ، فَلَيْسَ مِنَّا، وَلْيَتَبَوَّأْ مَقْعَدَهُ مِنَ النَّارِ، وَمَنْ دَعَا رَجُلًا بِالْكُفْرِ، أَوْ قَالَ: عَدُوَّ اللهِ، وَلَيْسَ كَذٰلِكَ إِلَّا حَارَ عَلَيْهِ» مُتَّفَقٌ عَلَيْهِ وَهٰذَا لَفْظُ رِوايَةِ مُسْلِمٍ.

వేరొకర్ని తన తండ్రిగా సూచించుకున్నవాడు కుఫ్ర్‌కు (సత్య తిరస్కారానికి) ఒడిగట్టినట్లే. తనది కాని వస్తువుని తనదని దావా వేసేవాడు మాలోని వాడుకాడు. అతను నరకంలో తన నివాసం ఏర్పాటు చేసుకోవాలి. ఎవరైనా మరో వ్యక్తిని దైవతిరస్కారి (కాఫిర్) అనో లేక 'ఓ దైవవిరోధి!' అనో పిలిస్తే ఎదుటి వ్యక్తి అలాంటివాడు కాని పక్షంలో ఆ నింద అతని మీదే పడుతుంది. *(బుఖారీ-ముస్లిం)*

ఈ వ్యాక్యాలు ముస్లింలోనివి.

*(సహీహ్ బుఖారీలోని మనాఖిబ్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని ఈమాన్ ప్రకరణం)*